# ఆదిశంకర కాలేజీ యాజమాన్యం పై చర్యలు చేపట్టాలి

## సీపీఐ, ఏ. ఐ. ఎస్.ఎఫ్ డిమాండ్




**గూడూరు,ఎప్రిల్ 09, వుదయం ప్రతినిధి:**
విద్యార్థుల పట్ల అభద్రతాభావంతో వ్యవహరిస్తున్న ఆదిశంకర కాలేజ్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీన ఆదిశంకర కాలేజ్ లో అన్యువల్ డే కార్యక్రమంలో విద్యార్థుల మధ్య గొడవ జరిగి కేసులు నమోదు అయ్యే విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యాయి అన్నారు. డీమ్డ్ యూనివర్సిటీ తో విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ , ఫీజుల దోపిడీ చేస్తుందన్నారు. ఆదిశంకర కాలేజీ యాన్యువల్ డే రాత్రి నుండి ఉదయం వరకు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఏ అధికారులు మీకు అనుమతిచ్చారని ప్రశ్నించారు. మీ కాలేజీ లో విద్యార్థుల మధ్య గొడవ జరిగితే మీరు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. మీ నిర్లక్ష్యం వలన విద్యార్థుల మీద కేసులు అయ్యి వారి జీవితాలు నాశనం అయ్యాయన్నారు. ఆదిశంకర కాలేజీ లో గతంలో కూడా ఎన్నో సంఘటనలు జరిగాయన్నారు. ఇకనైనా ఆదిశంకర కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. లేని పక్షంలో సీపీఐ , ఏ. ఐ.ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో కలశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ , శివ , శ్రీనివాసులు , రిజ్వాన్ ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# టీవీ ఛానల్ అధినేత రాధాకృష్ణపై చర్యలు చేపట్టాలి

## కావలి వైసిపి ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు



**కావలి, ఎప్రిల్ 09, వుదయం ప్రతినిధి:**
కావలి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఓ ఛానల్ అధినేత రాధాకృష్ణ పై వైసీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం కావలి పట్టణ మరియు కావలి రూరల్ మండలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు మరియు మహిళా కార్యకర్తలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జర్నలిజాన్ని అవమానపరుస్తూ, పత్రికా స్వేచ్ఛను దిగజారుస్తూ, చేతులెత్తి మొక్కవలసిన మహిళా సమాజాన్ని, వ్యక్తిత్వ హననం చేస్తూ, కించపరుస్తూ అవమానకరమైన దిగజారుడు మాటలు మాట్లాడిన ఓ న్యూస్ ఛానల్ అధినేత రాధాకృష్ణ పై భగ్గుమన్నారు. ఆ మీడియా ఛానల్ వారు చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కావలి 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై శెట్టిపల్లి సుమన్ కు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి మహిళా నాయకురాళ్ళు నందనవనం సీతాలక్ష్మి, మాజీ యం.పి.పి పర్రి మహేశ్వరి, పందిటి సుమలత, వెంగల్ శెట్టి కళ్యాణి మరియు నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు తదితరులు మాట్లాడుతూ రాధాకృష్ణ చేసినటువంటి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని, గౌరవించాల్సిన స్త్రీలను అవమానకర రీతిలో మాట్లాడడం, ఎదుటివారి వ్యక్తిత్వాన్ని ముఖ్యంగా మహిళా కార్యకర్తల వ్యక్తిత్వాన్ని కించపరచడం మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. దీనికి తగిన ప్రతిఫలాన్ని అనుభవించవలసి వస్తుందని చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కనుసన్నలలో వారి భావజాలానికి అనుగుణంగా ఆ న్యూస్ ఛానల్ యాజమాన్యం మరియు ఆ ఛానల్ ఎండి రాధాకృష్ణ పని చేస్తుంటారని మహిళల పట్ల వారి యొక్క ఆలోచన దృక్పథం చాలా అవమానకర రీతిలో ఉంటుంది అని దీనికి ప్రజలు రాబోయే రోజులలో తగిన బుద్ధి చెప్తారన్నారు. తక్షణమే ఆ రాధాకృష్ణ చేసినటువంటి వ్యాఖ్యలను ప్రభుత్వాధినేతలు ఖండించాలని, న్యూస్ ఛానల్ యాజమాన్యం వారు కూడా వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వారు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే, ప్రభుత్వం తగిన చర్యలను చేపట్టి వారిని విచారించి అరెస్టు చేసి , మరల మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ మరియు కావలి రూరల్ మండలం వైయస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# వీది కుక్కల దాడిలో దుప్పి మృతి



యర్రావారిపాలెం, ఏప్రిల్ 09 (వుదయం ప్రతినిధి): ఆహారం నీటి కోసం అడవి నుంచిసరి హద్దు గ్రామ పోలల్లోకి వచ్చిన దుప్పుల పై కుక్కలు దాడి చేసి చంపేస్తున్నాయి.వీది కుక్కల దాడిలో దుప్పి మృతి చెందిన సంఘటన గురువారం బోడే వాండ్లపల్లి పంచాయతీ కటారువాండ్లపల్లి సమీప పోలాల్లో చోటు చేసుకుంది. స్థానికులు గమనించి కుక్కలను తరిమి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారుల దుప్పి కళేబరాన్ని స్వాదీనం చేసుకుని పంచనామా నిర్వహించి సమీప అటవీ ప్రాంతంలో పూడ్చి వేశారు.

# ఏపీ మోడల్ కళాశాల ఇంటర్ అడ్మిషన్ దరఖాస్తుల ఆహ్వానం




యర్రావారిపాలెం ఏప్రిల్ 9(వుదయం ప్రతినిది): మండలంలోని మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ బి సరళ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కొరకు విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎం పి సీ ,బై పి సి, సి ఇ సి, ఎం ఇ సి గ్రూపులలో చేరేందుకు విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డు, ఫోటోలతో పాటు ఓసి ,బిసి విద్యార్థులు 200 రూపాయలు రుసుముతో మరియు ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులు 150 రూపాయలు రుసుముతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ మోడల్ కళాశాలలో చదివే బాలికలకు ఉచిత హాస్టల్ వసతి సౌకర్యం కలదని మొదటి సంవత్సరం నుంచి విద్యార్థులకు నీట్ మరియు ఎంసెట్ క్లాసు లు నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు. పదవ తరగతి పరీక్షలలో వచ్చిన మార్కుల మెరిట్ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాచారం కోసం స్థానిక మోడల్ కళాశాలలో సంప్రదించవలెను కోరారు.

# రానున్న రోజుల్లో ఏ ఐ ఆవశ్యకత ఎంతైనా అవసరం

## ఎంఈఓ గోవిందయ్య
## సాంకేతిక పరిజ్ఞానం వెలికి తీసే లక్ష్యంతో ముందుకు
## కరస్పాండెంట్ మంత్రి జాకబ్



**కావలి, ఎప్రిల్ 09, వుదయం ప్రతినిధి**
:రానున్న రోజుల్లో ఏఐ విద్య ఆవశ్యకత చాలా అవసరమని, ప్రతి విద్యార్థి ఆ దిశగా ఆలోచన పెంచుకోవాలని కావలి ఎంఈఓ గోవిందయ్య పేర్కొన్నారు. కావలి పట్టణం కచ్చేరి మిట్టలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ మరియు రోబోటిక్స్ మీద ఎగ్జిబిషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మంత్రి జాకబ్, కావలి ఎంఈఓ.1 గోవిందయ్య, అలాగే ఏఐ సంస్థ కార్డియోటిక్ సంబంధించిన సీఈఓ అజార్ మహమ్మద్, వారి టీం కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కరస్పాండెంట్ జాకబ్ మాట్లాడుతూ తమ స్కూల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఏఐ, రోబోటిక్స్ అంటే ఏమిటో తెలియచేయడానికి ఈ కోర్సును ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు నేర్పించడం జరిగింది అన్నారు. దాదాపు 50 నుండి 60 ప్రాజెక్టులు తయారు చేశారు. వారిలో దాగివున్న సాంకేతిక పరిజ్ఞానం వెలికి తీయటానికి ఈ కార్యక్రమాన్ని జరిగిస్తున్నామని కరస్పాండ్ తెలిపారు. అలాగే ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి ఎంఈఓ అయినా గోవిందయ్య మాట్లాడుతూ బాల్య దశ నుండి ఏఐ పరిజ్ఞానం అవసరమైందని, రానున్న దినాల్లో ఏఐ విద్య లేకపోతే భవిష్యత్తే లేదని, ఈ మంచి కార్యక్రమాన్ని పిల్లలకు అందించిన కరస్పాండెంట్ మరియు స్టాఫ్ ను, కార్డియాటిక్ సంస్థ వారిని కూడా అభినందించారు. ఏఐ నిపుణులు డా.జాన్ మాట్లాడుతూ చిన్న ఐడియా నే పెద్ద కార్యక్రమాలకు పునాది అని, చిన్న ఆలోచనతోటి గొప్ప గొప్ప ప్రాజెక్టులు చేయవచ్చని అందరూ ఈ విధముగా ప్రయత్నించాలని విద్యార్థులను కోరుతూ వారిని అభినందించడం జరిగింది. అనంతరం పిల్లలు చేసిన ప్రాజెక్టులను నిషితముగా పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లలు ఏఐతో చేసిన రోబోట్స్ ను చూసి మంత్రముగ్ధులయ్యారు. తమ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను చూసి సంతోషించారు. వచ్చిన తల్లిదండ్రులకు రోబోలతో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఐ.ఐ.టి మరియు నీట్ ఫౌండేషన్లో లూసిడా కాపీ రైటింగ్ లో ప్రతిభ చూపించిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు ఇప్పించారు. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమము జయప్రదం చేయబడింది. కరస్పాండెంట్ జాకబ్ పిల్లలను అభినందిస్తూ వచ్చివిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభినందించారు.

# ఆలయాల భూములకు వేలం పాటలు



**గూడూరు,ఎప్రిల్ 09, వుదయం ప్రతినిధి:**
గూడూరు పట్టణంలోని శ్రీ కృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో ఆలయానికి చెందిన భూములు అలాగే శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు చెందిన భూములకు వేలం పాటలు దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు .గూడూరు పట్టణంలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానంలో ఆలయ భూములకు గుంటూరు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ భూములు అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయని వాటిని వేలంపాట నిర్వహించి హెచ్ పాఠశాలలకు లీజుకు ఇవ్వడం జరిగిందని శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానం చెందిన దుకాణ సముదాయాన్ని శుభ్రం చేసి త్వరలో వేలం పాటలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోలు రవికృష్ణ,శ్రీనివాసులు రెడ్డి ,ప్రసాద్, తాతా శ్రీనివాసులు ఆలయ చైర్మన్ వాటం బెడు శివకుమార్ ,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఏబీయన్ రాధాకృష్ణపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ నాయకులు




ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 9వ తేదీ మహిళలను కించపరిచేలా, సభ్య సమాజం తలించుకునేలా ఏబీయన్ రాధాకృష్ణ ప్రసారం చేసిన వార్తలతో ఆ ఛానెల్ ఆంధ్రా బ్రోతల్ నెట్ వర్క్ లా తయారైందని, ఇలాంటి వారు మీడియాలో ఉండి సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారో చెప్పాలని ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, పార్టీని, ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలైన నీచ నికృష్ణమైన బాషతో దూషించిన వైనాన్ని నిరసిస్తూ, ఏబియన్ రాధాకృష్ణపైన, ప్రచారం చేసిన వ్యక్తులందరిపైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సైకు ఫిర్యాదును అందచేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు, పంచాయతీరాజ్ విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు షేక్ పర్వీన్ మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాల కోసం మావిగన్ ప్రతిపాదనను తీసుకొచ్చారని, మా నాయకుడు అడుగుజాడల్లో నడుస్తూ మేమంతా మావిగన్ కు సపోర్ట్ చేస్తే వైఎస్సార్సీపీ నాయకులను కించపరుస్తూ ఏబీయన్ రాధాకృష్ణ కొత్తపలుకు కార్యక్రమంలో సంస్కారహీనంగా మాట్లాడారని, అలాంటి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నామన్నారు. ఏబీయన్ రాధాకృష్ణపై మేము మాట్లాడుతుంటే అదేదో తప్పన్నట్లుగా సీయం, డిప్యూటి సీయంలు ట్విట్టర్ ద్వారా స్పందనలు తెలియచేస్తున్నారని, అయితే తమ పార్టీ నాయకుల రాసలీలలు ప్రతి 15 రోజులకొకసారి బయటకు వస్తున్నాయని, వాటిపై కూడా స్పందించాలన్నారు. అలా కాకుండా పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారికి డప్పు కొట్టే ఏబీయన్ కు సంపూర్ణ మద్దతును తెలుపుతూ ఇలా చేయడం సరికాదన్నారు. అమరావతి నిర్మాణం చేసేందుకు సుమారు 2 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెబుతున్న నాయకులు అంత నగదు ఎక్కడి నుంచి తీసుకొస్తారో చెప్పాలని, ఇది ప్రజలపై భారం కాదా అని, మా నాయకుడు సూచించినట్లుగా అభివృద్ధిలో ఉన్న ప్రాంతాన్ని రాజధానిని చేస్తే 10 శాతం ఖర్చుతో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారని, దానిని ఏదో తప్పు చేసినట్లుగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేసి మరీ ఇలా వికృత కార్యక్రమాలతో ప్రజలను డైవర్షన్ చేసేలా చూస్తున్నారని, ఇది సమర్ధించదగ్గ విషయం కాదన్నారు. మహిళలను కించపరిచిన రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలని, మహిళాభివృద్ధికి పెట్టపీట వేస్తున్నామని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం రాధాకృష్ణ వ్యాఖ్యలపై ఏమి సమాధానం చెబుతారని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాధాకృష్ణకు మద్దతు తెలపడం దారుణమని, ఇదే పంథాలో కొనసాగితే ఆంధ్రరాష్ట్రంలో మహిళా లోకమంతా ఏబీయన్ ఛానెల్ ను బ్యాన్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఆంద్రా సుబ్బారెడ్డి, తోడేటి మణి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కల్పనా రెడ్డి, కొండా చిన వెంకటేశ్వర్లు, బాలచెన్నయ్య, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోడేటి అశోక్, మాజీ సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, మైనారిటి నాయకులు షేక్ రహీం, షేక్ ఖజామస్తాన్, ఖాజావలి, యస్థాన్, అన్సర్, శ్రీనివాస్ యాదవ్, మల్లెంకొండయ్య, మధు, ప్రసాద్, వై పెంచలయ్య, కెపి వెంకటేష్, గులాం రసూల్, విష్ణు, బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై సోమశిల నుంచి ట్రిప్పర్ లారీలలో అక్రమ ఇసుక రవాణా

## ఆత్మకూరు ఆర్డీవో మాట లెక్క చేయని టిప్పర్ యజమానులు



ఆత్మకూర్ రూరల్ మర్రిపాడు (వుదయం ప్రతినిధి )ఏప్రిల్ 9వ తేదీ. సోమశిల నుండి ఇసుక ను లారీ ట్రిప్పర్లు పరిమితికి మించి ఇసుక లోడ్ చేసి ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నాయి. ఈ విషయమై ఆత్మకూరు ఆర్డీవో హెచ్చరించిన పట్టించుకోకుండా లారీ ట్రిప్పర్లు యజమానులు లెక్కనంగా ఇసుక లారీలను అధికలోడుతో మర్రిపాడు ముంబై రహదారి మీదగా పోతుండడంతో ప్రజలు బంబిలెత్తుతున్నారుతున్నారు. అధిక లోడుతో ఇతర వాహనదారులకు ముప్పు ప్రమాదం జరిగే పరిస్థితులు అధికంగా ఉన్నాయి.
రవాణా అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
## కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశం



కావలి, ఎప్రిల్ 09, వుదయం ప్రతినిధి:కావలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉపాధి హామీ పథకాన్ని "విబి జి రామ్ జీ" పథకం కింద అమలు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలనే దృఢ సంకల్పంతో ఈ సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా నీటి వనరులను సంరక్షించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువులు, చెక్డ్యామ్లు, కాలువలు వంటి నీటి వనరులు సముద్రంలో కలవకుండా కాపాడే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెక్డ్యామ్లకు షోల్డర్లు ఏర్పాటు చేయడం, చెరువులకు వచ్చే సర్ప్లస్ మరియు సప్లై ఛానళ్లను ఆధునీకరించడం, చెరువు కట్టలను బలోపేతం చేయడం వంటి పనులు ప్రాధాన్యంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాల నిర్మాణం వంటి పనులు మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా జరుగుతున్నందున, ఇందుకు అవసరమైన నిధులు అందుకోవాలంటే వేతన పనులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి జాబ్ కార్డ్ హోల్డర్కు సంవత్సరానికి 120 రోజుల పని కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నెలలో కావలి నియోజకవర్గానికి 11,182 మంది కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు కేవలం 781 మందికే పని లభించినట్లు వెల్లడించారు. మిగిలిన దాదాపు 10 వేల మందికి వచ్చే 21 రోజుల్లో ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు, నిధులను త్వరగా సమీకరించి, అన్ని పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికారులతో సమన్వయం కలిగి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఇంకా ఒక నెల తర్వాత మళ్లీ సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పరిశీలించి అవసరమైన సూచనలు ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "విబి జి రామ్ జీ" పథకాన్ని విజయవంతం చేసి, కావలి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలనే సంకల్పంతో అధికారులు పనిచేస్తున్నారని అన్నారు. అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ప్రతి ఉపాధి కార్మికుడికి 120 రోజుల పని అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసులు, ఏపిడి మృదుల, ఎంపీడీవోలు, ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






